రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సప్ ద్వారా పంపగలరు

TGTEL/25/A1964

# తొలి ఆకాంక్ష

akankshanews.com

తెలుగు సంచలన దిన పత్రిక

రిపోర్టర్లు కావలెను

పాలమ్మురుకి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా నూతనంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాలో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు · మండల · నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :
9908333465.8333818121

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 77 ఎడిటర్ :పెనుగొండ సతీష్ ఆదివారం 26 అక్టోబర్ 2025 పేజీలు 8 వెల 5.00

## 14 వేల అగన్వాడీ

# టీచర్, హెల్పర్ల నియామకం



- గ్రేడ్ వన్ సూపర్‌వైజర్లకు నియామక పత్రాల అందచేత
- వెల్లడించిన మంత్రి సీతక్క

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 25 : త్వరలో 14వేల అంగన్వాడీ టీచర్ హెల్పర్ల నియామకాన్ని చేపట్టబోతున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. మహిళా శిశు సంక్షేమాన్ని తమ ప్రభుత్వం ప్రాధాన్యతగా ఎంచుకుందని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. ఎన్నో సవాళ్లు ఉన్నా ఆకాశాన్ని చీల్చుకొని అంతరిక్షం వరకు మహిళలు చేరుకుంటున్నారని ఉద్ఘాటించారు. ఐసీడీఎస్ సేవలకు భారతదేశంలో దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ప్రాణం పోశారని నొక్కిచెప్పారు. మహిళా శిశు సంక్షేమ శాఖలో గ్రేడ్ వన్ సూపర్‌వైజర్లుగా నియమితులైన అభ్యర్థులకు నియామక పత్రాలని శనివారం మంత్రి సీతక్క అందజేశారు. ఈ సందర్భంగా గ్రేడ్ వన్ సూపర్‌వైజర్లుగా నియమితులైన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారితో మంత్రి సీతక్క ముచ్చటించారు. ఈరోజు 181 మంది సూపర్‌వైజర్లుగా నియామక పత్రాలు అందుకున్నారని చెప్పుకొచ్చారు. వేల మందితో పోటీపడి మీరు ఈ కొలువులు సాధించారని తెలిపారు. మీ నిరీక్షణలు ఫలించాయని అన్నారు. మీ ఉద్యోగ కలలను సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నెరవేర్చిందని ఉద్ఘాటించారు.

2లో



## కాంగ్రెస్‌ను ఓడిస్తేనే

# బుద్ధి వస్తుంది

- జూబ్లీహిల్స్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర సాగాలి
- లేదంటే అదే నిర్లక్ష్యంతో పాలన సాగిస్తారు
- పార్టీలో చేరిన వారితో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబరు 25 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. రెండేళ్లలో కేసీఆర్‌ని తిట్టడం తప్ప సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణకు ఏమి చేశారని నిలదీశారు. రాష్ట్రంలో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే సమయం వచ్చిందని కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం అవుతుందని చెప్పారు. మోసాన్ని మోసంతోనే జయించాలని కేటీఆర్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్ డివిజన్ బీజేపీ పార్టీ మాజీ అధ్యక్షుడు తోట మహేష్ ముదిరాజ్, తన అనుచరులతో కలిసి శనివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ


2లో

## వైన్ షాపుల డ్రాకు

# హైకోర్టు గ్రీన్ సిగ్నల్

- మద్యం షాపుల డ్రాకు తొలగిన అడ్డంకులు
- 27న యధావిధిగా కలెక్టర్ల సమక్షంలో డ్రాలు
- ఏర్పాట్లు చేసుకోవాలని ఎక్సైజ్ శాఖ ఆదేశాలు

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, అక్టోబర్ 25 : తెలంగాణలో మద్యం షాపుల డ్రాకు అడ్డంకులు తొలగిపోయాయి. వైన్ షాపుల డ్రాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో అక్టోబర్ 27న యధావిధిగా మద్యం షాపుల డ్రా పక్రియను ఎక్సైజ్ శాఖ నిర్వహించనుంది. కాగా, వైన్ షాపుల కేటాయింపు కోసం గడువు ముగిసిన తర్వాత కూడా దరఖాస్తులు తీసుకున్నారని పేర్కొంటూ ఐదుగురు మద్యం వ్యాపారులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై శనివారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ నెల 18వ తేదీ వరకు ఉన్న మద్యం టెండర్ల గడువును 23వ తేదీ వరకు పెంచారని

2లో

## నిబంధనలకు విరుద్ధంగా

# బిఆర్ఎస్ ప్రచారం

- సొంత పత్రిక,ఛానల్‌లో విచ్చలవిడి ప్రసారాలు
- ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 25 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ దగ్గర పడుతున్న కొద్దీ రాజకీయం మరింత రసవత్తరంగా మారుతోంది. నామినేషన్ల పక్రియ ముగియగా.. ఇప్పుడు ప్రచార పర్వం ఊపందు కుంది. నియోజకవర్గ పరిధిలో అధికార బీఆర్ఎస్.. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలు హోరాహోరీగా ప్రచారం చేస్తున్నాయి. అయితే, బీఆర్ఎస్ ప్రచారం పర్వంపై కాంగ్రెస్ ఈసీని ఆశ్రయిం చింది. బీఆర్ఎస్

2లో

## తన ఓటమికి

# కుట్ర ఉందో లేదో చెప్పాలి

- కుట్రలు చేసే నన్ను బయటకు గెంటేసారు
- హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం
- నిజామాబాద్‌లో ప్రారంభమైన జాగృతి జనంబాటలో కవిత





(ఆకాంక్ష న్యూస్)

నిజామాబాద్, అక్టోబర్ 25 : గత 20 ఏళ్లుగా కేసీఆర్, భారత రాష్ట్రసమితి పార్టీ కోసం పని చేశానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. అయితే తనను కుట్రలతో బయటకు పంపారని అన్నారు. శనివారం జాగృతి జనం బాటను నిజామబాద్ నుంచి ప్రారంభించారు. ఇవాళ నిజామాబాద్ జిల్లా, నవీపేట్ మండలం యంచ గ్రామంలో ఆమె పర్యటించి ప్రారంభ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నిజామాబాద్‌లో తాను ఓటమి పాలవ్వడం వెనుక కుట్ర ఉందో లేదో భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలు ఆలోచించాలన్నారు. ఇంటి గుట్టు బయటపెట్టి.. కుట్ర చేసి నన్ను బయటకి పంపించారు. ఇప్పుడు నా దారి నేను వెతుక్కుంటున్నా. ఈ జిల్లా బిడ్డగా, కోడలిగా మీ ఆశీర్వాదం కోసం వచ్చా. 27 ఏళ్ల వయస్సులో ఉద్యమంలోకి వచ్చా. ఎన్ని కష్టాలు ఎదురైనా సరే సహనంతో ఎదురు చూశానని అన్నారు. నేను భారత రాష్ట్రసమితి పార్టీకి వ్యతిరేకంగా ఏమీ చేయలేదు. కానీ, కుట్ర చేసి నన్ను బయటకు పంపించారు. ఏం కుట్ర జరిగిందో పిల్లల్ని అడిగినా చెబుతారు. ఎన్ని అవమానాలు జరిగినా భరించాను. ఈ సమయంలో ఆశీర్వాదం కావాలని మీ ముందుకొచ్చానని అన్నారు. తొలి అడుగు మన గడ్డ మీద

2లో

## హ్యామ్ టెండర్లలో

# 8వేల కోట్ల కుంభకోణం

- దీనిపై ఇక నిత్యం పోరాడుతూనే ఉంటాం
- అవినీతిలో మునిగితేలులుతున్న మంత్రులు
- మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి విమర్శలు

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, అక్టోబర్ 25 : ఇందిరమ్మ రాజ్యంలో రోజుకో అవినీతి, పూటకో కుంభకోణం బయట పడుతున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. ఓ పని టెండర్‌కు సంబంధించి మంత్రుల మధ్య వివాదం తలెత్తితే సీఎం ఇద్దరినీ కూర్చో బెట్టి వాటాలు పంచారని ధ్వజమెత్తారు. డెక్కన్ సిమెంట్స్ కంపెనీ వారిని గన్ పెట్టి బెదిరించారని, ఇందులో సీఎం పాత్ర ఉందని మంత్రి కూతురే ఆరోపించారన్నారు. ముఖ్యమంత్రి, సీఎం పేషీ

2లో

## అమరులకు..ఉద్యమకారులకు

# తీరని అన్యాయం





- గత పదేళ్లలో వారికి సరిగా ఉద్యోగాలు ఇవ్వలేదు
- వారిని ఆదుకోవడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం
- అంతర్గతంగా తాను కొట్లాడినా న్యాయం జరగలేదు
- జాగృతి జనంబాట ప్రారంభంలో కవిత భావోద్వేగం

(ఆకాంక్ష న్యూస్)

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత భావోద్వేగానికి లోనయ్యారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ అమరుల స్థూపానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఉద్యమకారుల కోసం పోరాడలేకపోయామని, అమరవీరుల కుటుంబాలకు అనుకున్నంత న్యాయం చేయలేకపో యామని భావోద్వేగానికి లోనయ్యారు. ఉద్యమ కారులకు న్యాయం జరిగేవరకు పోరాడనందుకు బహిరంగ క్షమాపణ చెప్పారు. కాగా, కవిత శనివారం నుంచి 'జాగృతి జనం బాట' కార్యక్రమం నిర్వహించనున్నారు. వరుసగా 4 నెలల పాటు ప్రజలతో ఉండేలా కార్యక్రమాలు

2లో

## కర్నూలు బస్సు దుర్ఘటనలో

# వీడిన మిస్టరీ

- ప్రమాదానికి ముందే బైకర్ పడిపోయినట్లు గుర్తింపు
- బైకును తీసే లోపే లాక్కెళ్లిన బస్సు..అంతలోనే ప్రమాదం
- వివరాలు వెల్లడించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్

(ఆకాంక్ష న్యూస్)

కర్నూలు, అక్టోబరు 25 : తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాదం నింపిన కర్నూలు బస్సు ప్రమాద దుర్ఘటన మిస్టరీ వీడింది. బస్సు ప్రమాదంపై పోలీసుల దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడయ్యాయి. వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో మంటలు చెలరేగి 19

2లో

# ఇంటర్ విద్యావిధానంలో మార్పులు

- వచ్చే ఏడాది నుంచే అమల్లోకి కొత్త సిలబస్
- ఫిబ్రవరి 18 నుంచి ఇంటర్ పరీక్షలు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 25 : తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షల షెడ్యూల్ విడుదలయ్యింది. 2026 ఫిబ్రవరి 25 వ తేదీ నుంచి మార్చి 18 వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తామని ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య శనివారం ప్రకటించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలను ఆయన మీడియాకు తెలిపారు. ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్‌లో కూడా ల్యాబ్స్, ప్రాక్టికల్స్ ఎగ్జామ్స్ ఉంటాయని, ఇంగ్లీష్‌లో ఉన్నట్లుగానే మిగతా భాషల్లోనూ ప్రాక్టీకల్స్ నిర్వహిస్తామని వెల్లడించారు. 12 ఏళ్ల తర్వాత ఇంటర్ సిలబస్‌లో మార్పులు జరగబోతున్నట్లు తెలిపారు. మ్యాథ్స్, ఫిజిక్స్ , కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ సిలబస్ మారబోతున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ విద్యా విధానంలో మార్పులతో పాటు పరీక్షల తేదీలను ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య విడుదల చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో కూడా ల్యాబ్స్ , ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ఉంటాయి.. అలాగే, ఇంటర్ సిలబస్ లోనూ మార్పులు చేసినట్లు ప్రకటించారు. 12 సంవత్సరాల తర్వాత మ్యాథ్స్, ఫిజిక్స్ కెమిస్ట్రీ, బొటనీ, జువాలాజీలో సిలబస్ లో మార్పులు జరిగాయని ప్రకటించారు. హ్యూమానిటీస్ స్టబెక్టుల్లో యాక్టివిటీ బేస్డ్ సిలబస్ ఏప్రిల్ మొదటి వారంలో బుక్స్ అందుబాటులోకి వస్తాయని ఇంటర్ బోర్డు సెక్రటరీ వెల్లడించారు.

# దేవుని తండాలో అంగన్వాడి టీచర్ ఉరి ఆత్మహత్య

చందుర్తి, అక్టోబర్ 25 (ఆకాంక్ష): రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం సనుగుల దేవుని తండాకు చెందిన అంగన్వాడి టీచర్ గొట్టె పరిమళ (45) శనివారం ఉదయం తన ఇంటిలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటనతో గ్రామం అంతా విషాద ఛాయలు అలుముకున్నాయి.స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. గత 23 సంవత్సరాలుగా అంగన్వాడి టీచర్గా విధులు నిర్వహిస్తున్న పరిమళ కొంతకాలంగా అనారోగ్యంతో పాటు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఈ సమస్యలే ఆమెను తీవ్ర నిరాశకు గురి చేసి, ఆత్మహత్యకు ప్రేరేపించి ఉండొచ్చని ఊహిస్తున్నారు.పరిమళకు భర్త నరేష్, ఇద్దరు కుమారులు శరత్ కుమార్, సుశాంత్ ఉన్నారు. కుటుంబసభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం చందుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. గ్రామ ప్రజలు పరిమళ మరణాన్ని తీవ్రంగా బాధపడుతూ, ఆమె సేవా మనసును స్మరించుకుంటున్నారు. ఆమె మృతితో గ్రామం అంతా విషాదంలో మునిగిపోయింది.

# రాజన్న ఆలయ హుండీ లెక్కింపు ముగింపు

**- 36 రోజుల్లో రూ.2.19 కోట్ల ఆదాయం**



వేములవాడ, అక్టోబర్ 25(ఆకాంక్ష) : ప్రజల భక్తిశ్రద్ధలకు నిలువెత్తు నిదర్శనంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో గత 36 రోజుల పాటు భక్తుల విరాళాలతో నిండిన హుండీ లెక్కింపు పూర్తయింది. ఈ సందర్భంగా వెలువడిన వివరాల ప్రకారం, మొత్తం హుండీ ఆదాయం రూ.2 కోట్లు 19 లక్షలు 35 వేల 165 రూపాయలుగా నమోదైంది.భక్తులు ఇచ్చిన మిశ్రమ బంగారం 124 గ్రాములు 500 మిల్లీ గ్రాములు, మిశ్రమ వెండి 10 కిలోల 500 గ్రాములుగా లెక్కించబడినట్లు ఆలయ అధికారులు తెలిపారు.హుండీ లెక్కింపులో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవి, ఏసీ కార్యాలయ పరిశీలకులు ఎం. రాజమౌళి, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. లెక్కింపులో పారదర్శకతను కాపాడేందుకు రాజన్న ఆలయ సేవాసమితి సభ్యులు కూడా హాజరయ్యారు.భద్రతా ఏర్పాట్లను ఎస్పీఎఫ్ సిబ్బంది, హోమ్ గార్డులు మరియు అవుట్సోర్సింగ్ సిబ్బంది కట్టుదిట్టంగా నిర్వహించారు. హుండీ లెక్కింపుతో భక్తుల సేవా కార్యక్రమాలు మరింత ఉత్సాహంగా సాగుతున్నాయని ఆలయ అధికారులు పేర్కొన్నారు.ప్రతిరోజూ వేలాదిమంది భక్తులు దర్శనార్థం వచ్చే వేములవాడ రాజన్న ఆలయం, రాష్ట్రంలో అత్యధిక ఆదాయం వచ్చే ఆలయాలలో ఒకటిగా కొనసాగుతుండటం విశేషం.

# నవంబర్ 13లోపు పదవ తరగతి పరీక్ష ఫీజు చెల్లింపు

**- జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి**

పెద్దపల్లి, అక్టోబర్ 25(ఆకాంక్ష) : మార్చి-2026లో జరగబోయే పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తప్పనిసరిగా నవంబర్ 13లోపు పరీక్ష ఫీజును చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి డి. మాధవి సూచించారు.ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర పరీక్షల విభాగం డైరెక్టర్ ఆదేశాల మేరకు పదవ తరగతి, వృత్తి విద్య (%ఎశీఝఅశీఖ్రీ%) మరియు ఓపెన్ స్కూల్ (%ూూజ%) పరీక్షలకు సంబంధించిన ఫీజు చెల్లింపు షెడ్యూల్ను వివరించారు.ఆలస్య రుసుము లేకుండా నవంబర్ 13లోగా ఫీజు చెల్లించవచ్చని, నవంబర్ 29 వరకు రూ.50 ఆలస్య రుసుముతో, డిసెంబర్ 11 వరకు రూ.200 ఆలస్య రుసుముతో, డిసెంబర్ 29 వరకు రూ.500 ఆలస్య రుసుముతో ఫీజు చెల్లించవచ్చని పేర్కొన్నారు.రెగ్యులర్ విద్యార్థులు రూ.125 ఫీజు చెల్లించవలసి ఉంటుందని, ఫెయిల్ అయినవారు మూడు సబ్జెక్టుల వరకు రూ.110, మూడు కంటే ఎక్కువ సబ్జెక్టులు రాసేవారు రూ.125 ఫీజు చెల్లించవచ్చని తెలిపారు.పరీక్ష దరఖాస్తు పత్రాలు, ఫీజు చెల్లింపు వివరాలు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుల వద్ద లభిస్తాయని, అదనంగా ఎటువంటి ఫీజులు విద్యార్థుల నుండి వసూలు చేయరాదని జిల్లా విద్యాశాఖ అధికారి హెచ్చరించారు. నోటిఫికేషన్లో పేర్కొన్న ఫీజు కంటే అదనంగా వసూలు చేసే పాఠశాలలపై కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పూర్తి వివరాలకు www.bse.telangana.gov.in వెబ్సైట్ను సందర్శించాలని సూచించారు.

# రణరంగమా.. రామగుండమా..!

**- గల్లీ స్థాయి లొల్లి ఢిల్లీ వరకు..!**

**- కూల్చివేతలపై ఎన్ హెచ్ఆర్సీ, రాష్ట్రపతికి ఫిర్యాదు**



గోదావరిఖని. అక్టోబర్25 (ఆకాంక్ష) : రామగుండంలో కూల్చివేతల వివాదం మరింత ముదురుతోంది. గోదావరిఖని హనుమాన్ నగర్కు చెందిన ఓ వ్యక్తి స్థానిక మున్సిపల్, సింగరేణి అధికారులతో పాటు ఒక ముఖ్య ప్రజా ప్రతినిధిపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్హెచ్ ఆర్సీ)కి, రాష్ట్రపతికి లిఖిత పూర్వక ఫిర్యాదు చేయడంతో సంచలనం రేగింది. నగరంలో గల్లీ స్థాయి వివాదం ఇప్పుడు ఢిల్లీ దాకా చేరి రామగుండం వాతావరణాన్ని రణరంగంగా మార్చిందని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.ఓ ప్రజా ప్రతినిధి ఆధ్వర్యంలో కొందరు సింగరేణి, మున్సిపల్ అధికారులు తమ ఆధిపత్యం చూపిస్తూ ఇళ్లను అక్రమంగా కూల్చివేయిస్తున్నారన్న ఆరోపణలతో ఆ బాధితుడు రాష్ట్రపతి భవన్ కు ఎన్హెచ్ఆర్సీకి ఫిర్యాదు చేసినట్టు సమాచారం. ఆ ఫిర్యాదు రాష్ట్రపతి కార్యాలయం నుండి తెలంగాణ ముఖ్య కార్యదర్శి (సీఎస్)కు బదిలీ చేయబడినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. పిటిషన్ దారుడిని కలసి నివేదికను సమర్పించాలని సీఎస్కు రాష్ట్రపతి కార్యాలయం ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఇక ఎన్హెచ్ఆర్సీకి సమర్పించిన ఫిర్యాదు కూడా గమనార్హమే. దానిపై స్పందించిన ఎన్హెచ్ఆర్సీ అధికారులు తెలంగాణ డీజీపీకి దానిని పంపగా, అక్కడి నుండి రామగుండం పోలీస్ కమిషనర్కి, అనంతరం విచారణ నిమిత్తం డివిజనల్ ఆఫీసర్కు ఈ నెల 16వ తేదీన రిఫర్ చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ప్రస్తుతం ఆ ఫిర్యాదు ఆధారంగా స్థానిక అధికారుల నుండి వివరణలు తీసుకునే ప్రక్రియ కొనసాగుతున్నట్టు సమాచారం. ఇది ఇలా ఉంటే ఎన్హెచ్ఆర్సీ,రాష్ట్రపతి కార్యాలయంకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. హనుమాన్ నగర్లో రేకుల షెడ్లు ఏర్పాటు చేసి నివసిస్తున్న తానను, తమ కుటుంబ సభ్యులను కొంతమంది సింగరేణి, మున్సిపల్,ప్రజా ప్రతినిధికి సంబంధించిన వ్యక్తులు జీ ప్లస్ వన్ నిర్మాణం చేసుకోవాలని కొంత మంది లేదంటే రేకుల షెడ్డు ను కూల్చివేస్తామని బెదిరిస్తున్నారని అలాగే ఈ ఫిర్యాదు చేసిన నాకు ప్రాణభయం ఉందని ఏ క్షణమైనా ఎవరైనా మాపై దాడులు చేస్తారని ఇబ్బందులకు గురి చేస్తారని ఫిర్యాదుల పేర్కొన్నారు.ఈ వ్యవహారంలో స్థానిక ప్రజా ప్రతినిధి పేరు కూడా ఉన్నట్టు సమాచారం. పిటిషన్ దారుడు తన ప్రాణ భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఈ వ్యవహారంపై స్వతంత్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఎన్హెచ్ఆర్సీని కోరారు. ఇప్పటికే స్థానిక స్థాయిలో ఈ అంశం రాజకీయ వాతావరణాన్ని వేడెక్కించింది.ఇక రామగుండం డివిజన్ మున్సిపల్ పరిధిలో ఇటీవలి నెలల్లో చోటు చేసుకున్న కూల్చివేతలపై ఇప్పటికే ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. కూల్చివేతలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో కొంతమంది అధికారుల పాత్రపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు ఇళ్లు కూల్చివేస్తున్నారని మండిపడుతున్నారు.రామగుండం మున్సిపల్ పరిధిలో ఇప్పుడు చట్టమే లేని రాజ్యంగా మారిందని పలువురు విమర్శలు చేస్తున్నారు. ఇదే జరిగితే స్థానిక మున్సిపల్ అధికారులతో పాటు సంబంధిత ప్రజా ప్రతినిధులపై విచారణ తాలూకు తదుపరి చర్యలు చేపట్టే అవకాశం ఉందని పలువురు నిపుణులు పేర్కొంటున్నారు.ఇక నగరంలో ఈ ఘటనతో రాజకీయ వర్గాలు కూడా సుడిగాలి చర్చల్లో మునిగిపోయాయి. గల్లీ స్థాయి నుండి ఢిల్లీ దాకా ఈ కేసు వెళ్ళడంతో "రణరంగమా.. రామగుండమా..!" అనే వ్యాఖ్యలు ప్రజల్లో మార్మోగుతున్నాయి.

# ఇసుక అక్రమ రవాణా కేసులో డ్రైవర్ అరెస్ట్

**- రిమాండ్కు తరలింపు**

**- అక్రమ రవాణాపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం ఎస్సై రమేష్**



చందుర్తి, అక్టోబర్ 25 (ఆకాంక్ష): చందుర్తి మండల పరిధిలో ఇసుక అక్రమ రవాణా కేసులో పరారీలో ఉన్న డ్రైవర్ను పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్కు తరలించారు. ఈ విషయాన్ని చందుర్తి ఎస్సై రమేష్ శుక్రవారం వెల్లడించారు.వివరాల్లోకి వెళితే... అక్టోబర్ 14వ తేదీన చందుర్తి మండలం కిష్టంపేట గ్రామ సమీపంలో పోలీసులు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టర్ను గుర్తించి ఆపడానికి ప్రయత్నించారు. అయితే, పోలీసులు వచ్చారనే విషయం గమనించిన డ్రైవర్ ట్రాక్టర్ను అక్కడే వదిలేసి పారిపోయాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.అదే రోజున ట్రాక్టర్ యజమాని సద్దుల పవన్ను పోలీసులు అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా, కోర్టు ఆయనను రిమాండ్కు పంపింది. మరోవైపు పరారీలో ఉన్న డ్రైవర్ కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో మామిడిపల్లి గ్రామానికి చెందిన పత్తిరి శ్రీధర్ (27) అనే వ్యక్తి డ్రైవర్గా వ్యవహరించినట్లు గుర్తించారు.అతడిని శుక్రవారం అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ అనంతరం న్యాయస్థానంలో హాజరుపరచగా, కోర్టు రిమాండ్కు తరలించాలని ఆదేశించింది. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ.. ఇసుక అక్రమ రవాణాపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. చట్టానికి విరుద్ధంగా వ్యవహరించే వారిపై ఎటువంటి రాయితీ ఉండదని హెచ్చరిస్తున్నాం అని తెలిపారు.అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక దళాలు పర్యవేక్షణను మరింతగా పెంచినట్లు ఆయన తెలిపారు. పోలీసులు గ్రామస్థులకు కూడా హెచ్చరికలు జారీచేస్తూ, ఇలాంటి అక్రమ రవాణా గమనించిన వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ ఘటనతో చందుర్తి మండలంలో ఇసుక మాఫియా కదలికలు మళ్లీ చర్చనీయాంశమయ్యాయి. స్థానికులు పోలీసుల కృషిని అభినందించారు.

# లంచం తీసుకుంటూ "ఏసీబీ" వలలో చిక్కాడు జిల్లా అధికారి

మంచిర్యాల,అక్టోబర్ 25: మంచి ర్యాల జిల్లాలో అవినీతి నిరోధక శాఖ అధికారులు ఓ జిల్లా అధికారిని లంచం తీసుకుంటుండగా పట్టు కున్నారు. జిల్లా సహకార శాఖ అధికారి రాథోడ్ బిక్కు నాయక్ తన నివాసం ఎ మంచిర్యాల కేంద్రంలోని ఇక్బాల్ అహ్మద్ నగర్ లో రెండు లక్షల రూపాయలు లంచం స్వీకరిస్తుండగా ఏసీబీ బృందం చేతికి చిక్కారు. సస్పెండ్ అయిన ఉద్యోగికి పెరిగిన వేతనాలు మంజూరు చేసే క్రమంలో మొత్తం ?7 లక్షలు లంచం డిమాండ్ చేసిన బిక్కు నాయక్, తొలి విడతగా ?2 లక్షలు తీసుకునే సమయంలో వలపన్ని పట్టుబడ్డారు. బాధితుడు ఏసీబీని ఆశ్రయించడంతో, ముందస్తు ప్రణాళిక ప్రకారం వల పన్నిన ఏసీబీ అధికారులు ఆయనను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని అరెస్ట్ చేశారు.




# గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో న్యాయ అవగాహన సదస్సు

పెద్దపల్లిటౌన్, అక్టోబర్ 25(ఆకాంక్ష) : పెద్దపల్లి గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో శుక్రవారం న్యాయస్థానం చట్టాలపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ శ్రీమతి కుంచాల సునీత హాజరయ్యారు. ఆమెతో పాటు సీనియర్ సివిల్ జడ్జ్ కం లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ శ్రీమతి కె. స్వప్న రాణి, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ నుచ్చు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ జడ్జ్ సునీత మాట్లాడుతూ, విద్యార్థులు రాజ్యాంగం, హక్కులు, బాధ్యతలు, అలాగే న్యాయవ్యవస్థ ప్రాముఖ్యతపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. సమాజంలో చట్టాల అవగాహన కలిగిన యువతే మార్పుకు దోహదం చేయగలరని పేర్కొన్నారు. నేరాల శిక్షలు, వివిధ చట్టాల సెక్షన్ల వివరాలను విద్యార్థులకు సునిశితంగా వివరించారు.విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా తమ భవిష్యత్తును స్వచ్ఛంగా తీర్చిదిద్దుకోవాలని, ఎటువంటి కేసుల బారిన పడకూడదని సూచించారు. న్యాయవృత్తి పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులు క్రమశిక్షణ, నిబద్ధత, సేవా భావంతో ముందుకు సాగితే సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని ఆమె ప్రేరణనిచ్చారు.ఈ కార్యక్రమంలో డబ్ల్యూడబ్ల్యూఓ సభ్యురాలు శ్యామల న్యాయవాదుల ఆధ్వర్యంలో విద్యార్థులతో డ్రగ్స్ విముక్తి ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్ గారు, గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ మరియు లోక్ అదాలత్ మెంబర్ అల్లంకి రజనీ దేవి గారు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు విస్తృతంగా పాల్గొని సదస్సును విజయవంతం చేశారు.

# కోనరావుపేటలో కాషాయ జెండా తొలగింపు వివాదం

**బీజేపీ ఆగ్రహం, ఎంపీడీవో కార్యాలయం ముందు బైఠాయింపు**

రాజన్న సిరిసిల్ల.అక్టోబర్25(ఆకాంక్ష) : దీపావళి పర్వదినాన కాషాయ జెండా తొలగింపు రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉద్రిక్తతకు దారి తీసింది. కోనరావుపేట మండలంలోని నాగారం గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకోగా, గ్రామ కార్యదర్శి మహమ్మద్ అప్సన కాషాయ జెండాను తొలగించారనే ఆరోపణలతో బీజేపీ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు మిర్యాల కార్ బాలాజీ ఆధ్వర్యంలో శనివారం కోనరావుపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు పెద్ద ఎత్తున బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కార్యకర్తలు మత మనోభావాలను దెబ్బతీసే చర్యలను సహించమంటూ నినాదాలు చేశారు. బీజేపీ నాయకులు మాట్లాడుతూ... దీపావళి రోజున కావాలనే కాషాయ జెండాను తొలగించడం హిందూ భావజాలాన్ని అవమానించే చర్యగా అభివర్ణించారు. ఈ చర్య వెనుక ఉద్దేశపూర్వకంగా ఉద్రిక్తత సృష్టించే ప్రయత్నం ఉందని ఆరోపించారు. ప్రభుత్వ యంత్రాంగంలో పనిచేస్తున్న వ్యక్తులు మతపరమైన భావాలను కించపరచే చర్యలకు పాల్పడకూడదని హెచ్చరించారు.నిరసన అనంతరం బీజేపీ నాయకులు ఎంపీడీవో శంకర్ రెడ్డి, తాసిల్దార్ వరలక్ష్మిలను కలిసి, తమ అభ్యర్థనలను వివరించే వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామ కార్యదర్శి మహమ్మద్ అప్సనపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యదర్శిపై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలతో కోనరావుపేట మండలాన్ని స్తంభింపజేస్తాం అని నేతలు హెచ్చరించారు. అధికారులు ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, భవిష్యత్తులో ఇలాంటి మతపరమైన వివాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ఇదిలా ఉండగా, గ్రామంలో ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది. స్థానిక పోలీస్ అధికారులు ఉద్రిక్తత మరింత పెరగకుండా పరిస్థితిని సమీక్షిస్తూ గ్రామంలో గస్తీ బలగాలను మోహరించారు.మరోవైపు, అధికార వర్గాలు ఈ ఘటనపై నివేదిక కోరగా, ఎంపీడీవో కార్యాలయం పరిధిలో సిబ్బందిపై ప్రాథమిక విచారణ ప్రారంభమైనట్లు సమాచారం.

# బస్సు షెల్టర్ కోసం వెంకన్న ఆర్డిఓ నిధులు విడుదల



జనగాం జిల్లా/స్టేషన్ ఘనపూర్,అక్టోబర్ 25: స్టేషన్ ఘనపూర్ కేంద్ర మున్సిపాలిటీ పరిధిలోని చాగల్లు గ్రామంలోని బస్సు షెల్టర్ కోసం వెంకన్న ఆర్డిఓ నిధులు విడుదల చేయడం జరిగింది. దానికి కృతజ్ఞతగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు చేపూరి ప్రభాకర్ ఆధ్వర్యంలోగద్దె.అనిల్ కుమార్ అడ్వాకెట్మరియు భాస్కుల.,నాగరాజు.

# మంథనిలో డ్రగ్స్ నియంత్రణపై అవగాహన ర్యాలీ



మంథని,అక్టోబర్ 25 (ఆకాంక్ష) :మంథని పట్టణంలోని కాకతీయ హై స్కూల్ ఆధ్వర్యంలో శుక్రవారం డ్రగ్స్ నియంత్రణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థుల్లో మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో కో-కరికులర్ యాక్టివిటీలో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మంథని 2 ఎస్సై డి.సాగర్ మాట్లాడుతూ చిన్నపిల్లలు ఇలాంటి సామాజిక చైతన్య కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం ఎంతో అభినందనీయమని తెలిపారు. డ్రగ్స్ వినియోగం కరోనా కంటే ప్రమాదకరమని, దీనిని నిర్లక్ష్యం చేస్తే సమాజం మొత్తం నాశనం అవుతుందని హెచ్చరించారు. మత్తు పదార్థాలను నిర్మూలించడంలో పోలీసు శాఖ తమ వంతు కృషి చేస్తున్నదని, ప్రజలు కూడా సహకరించి అటువంటి వ్యాపారులను గుర్తించి పోలీసులకు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ యువతలో మత్తు పదార్థాల వినియోగం పెరగడం ఆందోళనకరమని, డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు యువతను చెడు మార్గంలో నడిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు మంచి పౌరులుగా ఎదగాలంటే ఇలాంటి దుష్ప్రవర్తనల నుండి దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, ఉపాధ్యాయులు పావని, స్రవంతి తదితరులు పాల్గొని డ్రగ్స్ ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ర్యాలీలో పాఠశాల విద్యార్థులు నినాదాలతో పాల్గొని ప్రజల్లో చైతన్యం కలిగించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# కామారెడ్డి జిల్లాలో హృదయ విదారక ఘటన

### - భార్యపై అనుమానంతో రోకలిబండతో హత్య

### - నాలుక కత్తిరించి దారుణ హత్య





కామారెడ్డి, అక్టోబర్ 25(ఆకాంక్ష) : కామారెడ్డి జిల్లా విఠల్వాడీ తండా లో దారుణ ఘటన చోటు చేసుకుంది. భార్యపై అనుమానంతో ఓ భర్త నరమేధం సృష్టించాడు. స్థానికులు చెబుతున్న వివరాల ప్రకారం.. కిషన్ అనే వ్యక్తి తన భార్య సవిత (42) పై అనుమానంతో ఘోరంగా దాడి చేశాడు. మొదట మాటామాటా పెరిగి గొడవ తలెత్తడంతో కిషన్ ఆగ్రహానికి గురై, భార్యపై దాడి చేశాడు. ముందుగా భార్య నాలుకను కత్తిరించిన కిషన్, అనంతరం ఆమె తలపై రోకలిబండతో బలంగా కొట్టడంతో సవిత అక్కడికక్కడే మృతి చెందింది. భయంకర దృశ్యాలను చూసి స్థానికులు షాక్‌కు గురయ్యారు. అడ్డుకోబోయిన పొరుగింటివారిపై కూడా కిషన్ దాడి చేసినట్టు సమాచారం. కిషన్%-%సవిత దంపతులు కొంతకాలంగా హైదరాబాదులోని లింగంపల్లి ప్రాంతంలో టీకొట్టు పెట్టుకొని జీవనం సాగిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఐదు రోజుల క్రితం మాత్రమే స్వగ్రామమైన విఠల్వాడీ తండాకు వచ్చారని తెలిసింది. ఇంట్లో తరచుగా గొడవలు జరుగుతున్నాయని, గత కొద్ది రోజులుగా సవిత ప్రవర్తనపై భర్తకు అనుమానం కలిగినట్లు సమాచారం. ఈ ఘోర ఘటనతో తండా అంతా విషాదంలో మునిగిపోయింది. సమాచారం అందుకున్న కామారెడ్డి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిందితుడు కిషన్‌పై హత్య కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్టు పోలీసు వర్గాలు వెల్లడించాయి. స్థానికులు ఈ దారుణాన్ని తీవ్రంగా ఖండిస్తూ మహిళల భద్రతపై ప్రభుత్వం మరింత కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కుటుంబ కలహాలు ప్రాణాంతకంగా మారిన ఈ సంఘటన జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

# ఫజల్‌నగర్‌లో విషాదం

### - వ్యవసాయ బావిలో పడి యువ రైతు మృతి

వేములవాడ, అక్టోబర్ 25 (ఆకాంక్ష): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం ఫజల్‌నగర్ గ్రామంలో దారుణ సంఘటన చోటు చేసుకుంది. పొలం పనుల నిమిత్తం వెళ్లిన యువ రైతు ప్రమాదవశాత్తు బావిలో పడిపోవడంతో మృతి చెందాడు. ఈ ఘటన గ్రామమంతా విషాదంలో ముంచెత్తింది. వివరాల్లోకి వెళ్తే ఎ ఫజల్‌నగర్‌కు చెందిన కీసరి అనిల్ (వయసు సుమారు 32) శుక్రవారం రాత్రి పొలం వద్దకు వెళ్లి తన వ్యవసాయ బావి దగ్గర పనులు చూసుకుంటుండగా జారిపడి బావిలో పడ్డాడు. రాత్రంతా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. శనివారం ఉదయం గ్రామస్తులతో కలిసి వెతికిన వారు అనిల్ మృతదేహాన్ని బావిలో తేలుతూ గుర్తించారు. వెంటనే స్థానికులు మృతదేహాన్ని బయటకు తీశారు. యువ రైతు అనిల్ అకాల మరణంతో గ్రామమంతా తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది. కుటుంబ పెద్దను కోల్పోయిన భార్య, చిన్నారులు ఆర్తనాదాలతో విలపించగా, చూసిన వారందరి కళ్లలో కన్నీరు ఆగలేదు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు చిన్నపాపలు ఉన్నారు. కుటుంబాన్ని నడిపించే ఆదారమైన యువకుడు ఇంతఘోరంగా మరణించడంతో గ్రామంలో శోకసంద్రం ఏర్పడింది. వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కుటుంబానికి ఈ సంఘటన తీరని లోటుగా మారింది. గ్రామంలోని స్నేహితులు, బంధువులు మృతుని ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులను ఓదారుస్తున్నారు. పోలీసులు ఘటనాస్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అనిల్ కష్టపడి జీవించే మంచి రైతు. ఎవరికీ చెడు చేయని వాడే ఇలా అకస్మాత్తుగా మృతి చెందడం గ్రామానికి భారమైన నష్టం" అని తెలిపారు. యువ రైతు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. పల్లె మొత్తం విషాద మేఘాలతో ముసురుకుంది.

# గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం




గోదావరిఖని,అక్టోబర్ 25,(ఆకాంక్ష):పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా శనివారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు ఉపయోగిస్తున్న టెక్నాలజీ గురించి,పౌరులు పొందాల్సిన సేవలు, డయల్ 100,షీ టీం,సైబర్ క్రైమ్,డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే నష్టాల గురించి, రిసెప్షన్,స్టేషన్ రైటర్,వి హెచ్ ఎఫ్ సెట్, టెలికాన్ఫరెన్స్,ఆన్ లైన్ ఎఫ్ఐఆర్,పార్టు మ్యాప్, ఆయుధాలు భద్రపరచు రూమ్, సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్, మైనర్ డ్రైవింగ్ చేయవద్దని,మోటర్ వాహనాల చట్టాల గురించి, వివిధ రకాల బందోబస్తు గురించి,సమాజంలో పోలీసుల పాత్ర,కర్తవ్యాలపై విద్యార్థులకు సమాచారం అందిస్తూ,నేర నివారణలో పోలీసుల పాత్రను వివరించి విద్యార్థినీ,విద్యార్థులకు అవగాహన కల్పించారు. నేరస్తులను ఫింగర్ ప్రింట్ విధానం ద్వారా గుర్తుపట్టే టెక్నాలజీ, ఫ్రెండ్లీ పోలీసింగ్ పై అవగాహన కల్పించారు. ఏదైనా నేరం జరిగినప్పుడు వెంటనే పోలీస్ వారికీ సమాచారం అందుంచాలని,ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేయాలనీ, ఏదైనా సమస్యతో వచ్చే బాధితులకు కార్పొరేట్ స్థాయిలో భరోసా,నమ్మకం కలిగే విధంగా పోలీస్ స్టేషన్ లో రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటు చేసి బాధితుల సమస్య తెలుసుకొని వారు చెప్పిన సమస్యను తెలుసుకొని వారిని పై అధికారులను కలిపించడం త్వరితగతికన సమస్య పరిష్కారానికి చట్టపరిధిలో చూడడం జరుగుతుందని అదేవిదంగా ఈ కార్యక్రమం వచ్చిన విద్యార్థినీ విద్యార్థులు ఇంటికి వెళ్లగా తమ తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు,బంధువులకి, చుట్టుపక్కల వారికి ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేయాలని పోలీసులు ఎప్పుడు ప్రజల రక్షణ కోసమే ఉన్నారని వారికీ తెలియచేయండి అని సూచించారు. చదువు ఒక్కటే విద్యార్థుల జీవితాలను మారుస్తుందని విద్యార్థిని,విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని తెలియజేశారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే తనయుడు దాసరి ప్రశాంత్ జన్మదిన వేడుకలు



ఓదెల, అక్టోబర్ 25 (ఆకాంక్ష): పెద్దపల్లి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఓదెలలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తనయుడు దాసరి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. బిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో, అభిమానులతో ఉత్సాహంగా సాగాయి. ఈ సందర్భంగా ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి దాసరి ప్రశాంత్ రెడ్డి ఆయురారోగ్యాలు, శ్రేయోభిలాషలు కాంక్షిస్తూ భక్తులు, స్థానికులు ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్ కట్ కార్యక్రమం నిర్వహించగా, నాయకులు, అభిమానులు, యువతరం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ యువజన మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, దాసరి ప్రశాంత్ రెడ్డి ప్రజా సేవలో నిబద్ధతతో ముందుకు సాగాలని, ఆయన్ని ప్రభావవంతమైన నాయకుడిగా ఎదగాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఆయన నాయకత్వంలో యువత సామాజిక సేవా కార్యక్రమాలకు మరింతగా ముందుకు వస్తోందని అన్నారు. ఈ వేడుకల్లో మాజీ సర్పంచ్ గుండేటి మధు యాదవ్, బినవేణి పర్శరాములు గౌడ్, యువ నాయకులు గడ్డం అజయ్, పిట్టల అరుణ్, గడ్డం శ్యామ్, పూసల సుమన్, పూసల శ్రావణ్, గుండేటి అరవింద్, అంబాల కుమార్, సూత్రాల శ్రావణ్, చెరుకు సాగర్, గ్యారవేణి మహేష్, మెరుగు మణికంఠ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దాసరి ప్రశాంత్ రెడ్డి అభిమానులు పూలమాలలు, బాణసంచా, కేక్ కటింగ్, సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవాన్ని మరింత అద్భుతంగా మార్చారు. ఓదెల గ్రామం మొత్తం ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. స్థానిక యువత పెద్ద సంఖ్యలో హాజరై ప్రశాంత్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్‌కు రాజన్న ప్రసాదం అందజేసిన ఈఓ






రాజన్న సిరిసిల్ల, అక్టోబర్25(ఆకాంక్ష) : వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి, కొత్తగా జిల్లా ఇంఛార్జి కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించిన గరీమా అగ్రవాల్‌కు రాజన్న ప్రసాదం అందజేశారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈఓ ఎల్.రమాదేవి, గరీమా అగ్రవాల్‌ను శాలువాతో సత్కరించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో కలెక్టర్‌కు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఈఓ రమాదేవి, వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల పురోగతిపై వివరణ ఇచ్చారు. జిల్లా ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు కేంద్రబిందువైన వేములవాడ ఆలయ అభివృద్ధి కోసం అన్ని విధాలా కృషి చేస్తామని కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఈ సందర్భంగా తెలిపారు. రాజన్న సన్నిధి మరింత వైభవంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ సహకారం అందిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చక వర్గం, దేవస్థాన సిబ్బంది, జిల్లా పరిపాలన విభాగాధికారులు పాల్గొన్నారు.

# మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ వర్క్‌షాప్ ప్రారంభం



పెద్దపల్లిటౌన్,అక్టోబర్ 25(ఆకాంక్ష) :మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజులపాటు సాగనున్న సైబర్ సెక్యూరిటీ వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాపిడ్ స్కిల్ సంస్థ రిసోర్స్ పర్సన్ అమన్ ఎలుగం మాట్లాడుతూ, కళాశాలలో అత్యున్నత సౌకర్యాలు విద్యార్థుల కోసం ఏర్పాటు చేయబడినందును కొనియాడారు. అమన్ ఎలుగం మాట్లాడుతూ, "ఇలాంటి సౌకర్యాలను విద్యార్థులు పూర్తిస్థాయిగా వినియోగించడం ద్వారా వారి భవిష్యత్తు అత్యంత మెరుగ్గా ఉంటుంది" అని తెలిపారు. విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించడానికి, సైబర్ సెక్యూరిటీ రంగంలో అవగాహన కల్పించడానికి ఈ వర్క్‌షాప్ ప్రత్యేకంగా ఉపయోగపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ ఏ.నవీన్ కుమార్, డైరెక్టర్ నవత, ప్రిన్సిపల్ డాక్టర్ టి. శ్రీనివాస్, అకౌంట్స్ ఆఫీసర్ పి. పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె. వెంకటేశ్వర్లు, డాక్టర్ వి. శ్రీధర్, అనిల్, శశికాంత్, రమ్య, వినోద, శరణ్య తదితరులు పాల్గొన్నారు. వర్క్‌షాప్‌లో విద్యార్థులు సైబర్ సెక్యూరిటీ సంబంధిత టెక్నికల్ నైపుణ్యాలను పొందే అవకాశం కలుగుతుంది, అలాగే భవిష్యత్తులో ఐటీ రంగంలో సుస్థిరమైన ఉద్యోగావకాశాలను సాధించడానికి మద్దతుగా ఉంటుంది. ఈ వర్క్‌షాప్ విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి, సైబర్ ప్రపంచంలో సురక్షితంగా మార్గదర్శకంగా నిలిచే విధంగా రూపొందించబడింది.

# ఉద్యమకారుడు జక్కుల మల్లయ్య కుటుంబానికి పరామర్శలు



ఓదెల,అక్టోబర్25 (ఆకాంక్ష): ఓదెల మండలం కొమిరే గ్రామానికి చెందిన సీనియర్ తెలంగాణ ఉద్యమకారుడు జక్కుల మల్లయ్య గుండెపోటుతో ఇటీవల మృతిచెందిన విషయం తెలిసిందే. ఆయన దశదినకర్మ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ పాల్గొని మల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ – మల్లయ్య మరణం తెలంగాణ ఉద్యమ చరిత్రలో తీరనిలోటు. ఆయన ఉద్యమ సమయంలో చూపిన త్యాగం, అంకితభావం యువతకు స్ఫూర్తిదాయకం. తెలంగాణ రాష్ట్రం సాధన కోసం మల్లయ్య కుమార్తె ప్రాణత్యాగం చేసిన సంఘటనను మేము ఎప్పటికీ మరచిపోలేం. ఉద్యమకారుల కుటుంబాల సంక్షేమం కోసం ఫోరం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుంది” అని అన్నారు. తదుపరి మల్లయ్య కుమారుడు జక్కుల తిరుపతిని పరామర్శించి, మనోధైర్యం నింపారు. కుటుంబ సభ్యులకు ఓదార్పు చెబుతూ, అవసరమైనంత సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా ఆర్ఎంపి పి.ఎం.పి అధ్యక్షుడు ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, ఇట్టవేణి ఎల్లయ్య, కొత్తిరెడ్డి మల్లారెడ్డి, పలకల కరుణాకర్ రెడ్డి, జక్కుల తిరుపతి, చిన్నవేణి మొండయ్య, కందుల సదాశివ్, కందుల అశోక్ పటేల్, పెద్దిరెడ్డి సంపత్ రెడ్డి, జక్కుల రమేష్, తొట్ల రాములు, ఉడుత రాజయ్య తదితరులు పాల్గొని నివాళులర్పించారు. గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై మల్లయ్య కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

# మంథని పట్టణంలో నాగుల చవితి ఉత్సవాలు

## - నాగమయ్య పుట్ట వద్ద భక్తుల రద్దీ - పాలు, పండ్లతో ప్రత్యేక నైవేద్యాలు



మంథని,అక్టోబర్ 25 (ఆకాంక్ష):మంథని పట్టణంలో నాగుల చవితి సందర్భంగా భక్తుల ఆధ్యాత్మిక ఉత్సాహం ఉరకలెత్తింది. పట్టణంలోని ప్రసిద్ధ నాగుల సంధిలోగల శ్రీ నాగమయ్య పుట్ట వద్ద శుక్రవారం తెల్లవారుజామున నుంచే భక్తుల రద్దీ మొదలైంది. ఉదయం నాలుగు గంటల నుంచీ సాయంత్రం వరకు వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, నైవేద్యాలు నిర్వహించారు. పాలు, పండ్లు, పువ్వులు, పసుపు, కుంకుమ, నూతన వస్త్రాలతో స్వామివారిని అలంకరించారు. భక్తులు ఉపవాసం ఉండి నాగదేవతను ఆరాధిస్తే సకల దోషాలు తొలగి కుటుంబంలో శాంతి, ఐశ్వర్యం చేకూరుతుందని విశ్వాసం. ఈ సందర్భంగా మహిళలు, యువతులు కుటుంబ సమేతంగా వచ్చి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ప్రత్యేకంగా నాగమయ్య పుట్ట చుట్టూ దీపాలంకరణలు, పూలతోరణాలతో అందంగా అలంకరించబడింది. ఇదే విధంగా మంథని మండలంలోని గాజులపల్లి, కూచిరాజుపల్లి గ్రామాల్లో కూడా నాగుల చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. గాజులపల్లిలోని నాగమయ్య పుట్ట వద్ద భక్తులు పెద్ద ఎత్తున హాజరై పూజలు చేయగా, కూచిరాజుపల్లెలో కూడా వందలాది మంది నాగదేవతను దర్శించుకున్నారు. భక్తులు 108 సార్లు “ఓం శ్రీ నాగేంద్రాయ నమః” అని జపిస్తూ నాగమయ్య కృపకు పాత్రులు కావాలని ప్రార్థించారు. శాస్త్రవేత్తలు చెబుతున్నదాని ప్రకారం, ఈ రోజున పాములకు చేసే నైవేద్యం నేరుగా నాగదేవతలకు చేరుతుందని విశ్వాసం. నాగుల చవితి రోజున 12 ప్రధాన నాగదేవతలను ఆరాధించే సంప్రదాయం ఈ ప్రాంతంలో ప్రత్యేకత సంతరించుకుంది. ఈ సందర్భంగా భక్తులు పాములకు పాలు సమర్పిస్తూ, సర్ప పూజ ద్వారా కుజదోషం, కాలసర్పదోషం, కళత్రదోషాలు తొలగుతాయని నమ్మకం వ్యక్తం చేశారు. పుట్ట నుండి మట్టి తీసుకుని కళ్లకు, చెవులకు రాసుకుంటే దోష నివారణ జరుగుతుందని కూడా ప్రజల విశ్వాసం. మంథని పట్టణమంతా ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. ప్రతి వీధి, ప్రతి దేవాలయం భక్తి గానాలతో మార్మోగింది. మహిళలు పాడే నాగుల పాటలు, వనితల మంగళహారతులు వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చాయి. నాగదేవత ఆశీర్వాదాలతో కుటుంబం శ్రేయస్సు, సుఖసమృద్ధి కలుగుతుందని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# సిరిసిల్ల మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ పకడ్బందీగా అమలు చేయాలి

## - ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్

## - అమృత్ 2.0 పథకానికి సిరిసిల్ల ఎంపిక

## - వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహణ

సిరిసిల్ల,అక్టోబర్25(ఆకాంక్ష) : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంగా ఉన్న సిరిసిల్ల మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్‌ను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ అధికారులు సూచించారు. అమృత్ 2.0 పథకం కింద సిరిసిల్ల మున్సిపాలిటీ ఎంపికైన నేపథ్యంలో, మాస్టర్ ప్లాన్ అమలు దిశగా చేపట్టిన చర్యలను సమీక్షించేందుకు శనివారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ మాట్లాడుతూ జీఐఎస్ సాంకేతికత ఆధారంగా రూపొందిస్తున్న బేస్ మ్యాప్స్, ల్యాండ్ యూజ్ మ్యాప్స్, మాస్టర్ ప్లాన్‌లు, అర్బన్ జియో పోర్టల్ వంటి ఆధునిక సాంకేతిక పద్ధతులు సిరిసిల్ల మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడతాయని తెలిపారు. ఇప్పటికే సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో డ్రోన్ సర్వే పూర్తయిందని, సోషియో ఎకనామిక్ సర్వే కూడా ముగిసిందని వెల్లడించారు. ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ప్రతి శాఖ తమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు, భవిష్యత్ ప్రణాళికలను సమగ్రంగా అందజేయాలని సూచించారు. మాస్టర్ ప్లాన్ అమలుతో పట్టణ పరిధిలో పారిశుధ్యం, త్రాగునీరు, డ్రైనేజీలు, రోడ్లు, విద్యుత్ వంటి మౌళిక సదుపాయాలు మరింత మెరుగుపడతాయని వివరించారు. వారం రోజుల్లోగా అన్ని శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన పూర్తి డేటాను సమర్పించాలని ఆదేశించారు. మాస్టర్ ప్లాన్ రూపకల్పనలో ప్రతి శాఖ చురుకుగా భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందని గరీమా అగ్రవాల్ స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జీఐఎస్ హబ్ డీటీసీపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ అశ్వినీ యాదవ్, డీటీసీపీ వారంగల్ ఏడీ జ్యోతి, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డీటీసీపీవో అన్సారీ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సమావేశం చివరగా ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ మాట్లాడుతూ, “సిరిసిల్ల పట్టణం అభివృద్ధి దిశగా వేగంగా సాగుతోంది. మాస్టర్ ప్లాన్ అమలు పటిష్టంగా జరిగితే సిరిసిల్ల పట్టణం మోడల్ మున్సిపాలిటీగా మారడం దూరం కాదని అన్నారు.

# కొలనూరులో మెగా రక్తదాన శిబిరం





ఓదెల,అక్టోబర్ 25 (ఆకాంక్ష) : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా సుల్తానాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కొలనూరులో శనివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొలనూరు మాజీ ఎంపీటీసీ, బీజేపీ ఓదెల మండల అధ్యక్షులు కరెంగుల శ్రీనివాస్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరులను స్మరించుకోవడం ప్రతి పౌరుడి కర్తవ్యమని పేర్కొన్నారు. రక్తదానం వంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను పెంపొందిస్తాయని, ఇలాంటి శిబిరాలు తరచూ నిర్వహించాలన్నదే తమ సంకల్పమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పోలీస్ అధికారులు, బీజేపీ కార్యకర్తలు, యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. యూత్ నేతలు, మండల సభ్యులు ఉత్సాహంగా రక్తదానంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ కరెంగుల శ్రీనివాస్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎన్నముల్ల మహేష్, దేవ మణికంఠ, కారెంగుల నవీన్, సీహెచ్ సాగర్, ఈదా శ్రీకాంత్, మాటూరి ప్రవీణ్, మాటూరి మోహన్, డి. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాల జ్ఞాపకార్థం నిర్వహించిన ఈ మెగా రక్తదాన శిబిరం కొలనూరులో ఆత్మీయ వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# ఓదెల మండలంలో దింపుడు కళ్లం

## -భూమి రక్షణకు పిలుపు.

## – తహసీల్దార్ ధీరాజ్ కుమార్‌కు గ్రామ ప్రముఖుల ఫిర్యాదు



ఓదెల. అక్టోబర్ 25(ఆకాంక్ష) :ఓదెల మండలం మడక గ్రామంలో దింపుడు కళ్లం భూమి అన్యాక్రాంతం కాకుండా రక్షించాలని కోరుతూ గ్రామ ప్రముఖులు ఓదెల తహసీల్దార్ ధీరాజ్ కుమార్‌కు లిఖిత పూర్వక ఫిర్యాదు సమర్పించారు. మడక గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి గోశిక రాజేశం, మాజీ ఆదర్శ రైతు నోముల మాధవరెడ్డి సంయుక్తంగా ఈ ఫిర్యాదును అందజేశారు. వివరాల్లోకి వెళ్తే ఎ గ్రామం పరిధిలోని మానేరు నది పక్కన, స్మశాన వాటిక సమీపంలో ఉన్న దింపుడు కళ్లం స్థలాన్ని పూర్వ కాలం నుంచీ గ్రామ ప్రజలు అంత్యక్రియల అవసరాల కోసం సామూహికంగా ఉపయోగిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ ప్రాంతంలో దుర్గమ్మ గుడి, మంచినీటి సరఫరా మోటారు, రహదారి సదుపాయాలు కూడా ఉన్నాయని వారు వివరించారు. అయితే ఇటీవలి కాలంలో కొందరు వ్యక్తులు ఆ స్థలాన్ని వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని, ఇది గ్రామ ప్రజల భావోద్వేగాలకు, సంప్రదాయాలకు భంగం కలిగిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల సామూహిక ప్రయోజనాల కోసం ఉద్దేశించబడిన ఆ స్థలాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాలకు వదిలిపెట్టకూడదని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో తహసీల్దార్ ధీరాజ్ కుమార్ తక్షణం చర్యలు తీసుకొని, ఆ భూమిని రికార్డుల్లో గ్రామ ప్రజల పేరుతో నమోదు చేయించి శాశ్వత రక్షణ కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. అనధికార ఆక్రమణలను నివారించి, సామూహిక స్థలాన్ని ప్రజల హక్కుగా నిలబెట్టేందుకు అధికార యంత్రాంగం చురుకైన చర్యలు చేపట్టాలని వారు కోరారు. గ్రామ ప్రజలు కూడా ఈ అంశంపై ఐక్యంగా స్పందించి, గ్రామ సంప్రదాయ స్థలాలను రక్షించడంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరుతున్నారు.

# ఆర్ఎంపీల నిర్లక్ష్య వైద్యం పట్ల సీరియస్ వైద్య ఆరోగ్యశాఖ..!

## - రాచర్ల గుండారంలో ఆర్ఎంపీ క్లినిక్ మూసివేత...

## - కఠిన హెచ్చరికల జారీ..!

## - ప్రథమ చికిత్సలకే పరిమితం కావాలి..

## - నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు...

## - డీఎంహెచ్ఓ డాక్టర్ ఎస్.రజిత

రాజన్న సిరిసిల్ల,అక్టోబర్ 25 (ఆకాంక్ష): జిల్లాలో అనధికారిక వైద్యం చేస్తున్న ఆర్ఎంపీలపై వైద్య ఆరోగ్యశాఖ ఉక్కుపాదం మోపింది. ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గుండారం గ్రామంలో అనుమతుల్లేకుండా వైద్యం నిర్వహిస్తున్న ఒక ఆర్ఎంపీ క్లినిక్‌ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.రజిత స్వయంగా దూసుకెళ్లి తనిఖీ చేసి మూసివేశారు. ఆర్ఎంపీలు కేవలం ప్రథమ చికిత్సలకే పరిమితం కావాలనీ, రోగులకు మందులు, ఇంజెక్షన్లు, గ్లూకోజ్ (సెలైన్) వంటి వైద్యపరమైన చికిత్సలు ఇవ్వడం పూర్తిగా నిషేధం అని స్పష్టం చేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తప్పవని డీఎంహెచ్ఓ హెచ్చరించారు. ఇటీవల ఒక ఆర్ఎంపీ నిర్లక్ష్య వైద్యం కారణంగా తీవ్ర అనారోగ్యానికి గురైన హిమాన్స్ అనే బాలుడిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వ్యక్తిగతంగా పరామర్శించారు. బాలుడి ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని ఆమె తెలిపారు. జిల్లాలోని ప్రతి ఆర్ఎంపీ వైద్యుడు ప్రజల ప్రాణాలను ఆటబొమ్మలుగా కాకుండా, నిబంధనల ప్రకారం మాత్రమే వ్యవహరించాలని డాక్టర్ రజిత స్పష్టం చేశారు. ప్రజలు కూడా అనధికార వైద్యులను నమ్మకుండా ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధినిరోధక టీకా అధికారి డాక్టర్ సంపత్, వైద్య సిబ్బంది మహేష్ గౌడ్, ఇతర ఆరోగ్య విభాగ అధికారులు పాల్గొన్నారు.

# హంటర్ రోడ్ లోని మెడికవర్ ప్రైవేట్ ఆసుపత్రిలో మరోసారి ఠాగూర్ సినిమా సీన్ రిపీట్

హన్మకొండ,హంటర్ రోడ్, అక్టోబర్ 25 : మృతి చెందిన వ్యక్తికి ట్రీట్మెంట్ చేస్తున్నామంటూ రెండు లక్షలు వసూలు చేసిన ఆసుపత్రి యాజమాన్యం. చెన్నారావుపేట మండలం కి చెందిన మహేష్ అనే వ్యక్తి నిన్న గడ్డి మందు తాగి మెడికేవర్ ఆసుపత్రిలో అడ్మిట్ అవ్వగా.. తమ కుమారుడు నిన్న మృతి చెందిన ఆ విషయం తమకు తెలియకుండా.. నిన్న లక్ష రూపాయలు ఈరోజు లక్ష రూపాయలు వసూలు చేశారని మృతుడి బాధితులు ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. విషయం బయటికి వెళ్లడంతో అప్రమత్తమైన ఆసుపత్రి సిబ్బంది బంధువులను మభ్యపెట్టి మృతి దేహాన్ని ఇస్తాము మిగిలిన డబ్బులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని కుటుంబీకులు తెలిపారు.



# గనుల అమ్మకాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

## - కొత్త గనులు, ఉద్యోగాలకై సింగరేణిని రక్షించుకుందాం
## - సింగరేణి కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం

(ఆకాంక్ష న్యూస్)

గోదావరిఖని టౌన్, అక్టోబర్ 25 : తెలంగాణ రాష్ట్రంలో అత్యంత కీలకమైన పరిశ్రమ, 150 యేళ్ళ చరిత్ర కలిగిన సింగరేణి సంస్థకు ప్రమాదం ముంచుకొచ్చిందని ప్రొఫెసర్ కోదండరామ్, సింగరేణి కార్మిక సంఘాల నాయకులు టి.శ్రీనివాస్ (ఐఎఫ్టియు), మాదాసు రామ్మూర్తి (టీజీబీకేఎస్), కామెర గట్టయ్య (తెలంగాణ ఉద్యోగుల సంఘం), రత్నాకర్ రావు (టీవిస్టియుసి), రాజమౌళి (సిఐటియు), కే.విశ్వనాథ్ (ఐఎఫ్టియు), జి.రాములు (ఏఐఎఫ్టియు), తోకల రమేష్ (టియుసిఐ) సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో ఐఎఫ్టియు నాయకులు ఐ.కృష్ణ అధ్యక్షతన శనివారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు హాజరై మాట్లాడారు. సింగరేణి బొగ్గు గనులను అమ్మకాలకు పెట్టడం ద్వారా, కొత్త గనులు ఏర్పాటుచేయకుండా అడ్డుపడటం ద్వారా, సింగరేణి మనుగడ లేకుండా చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకుంటున్నాయని ఆరోపించారు. లాభాలతో నడుస్తున్న సింగరేణి సంస్థలో కొత్త గనులు తవ్వడానికి, ఉద్యోగాలు, ఉపాధిని కల్పించడానికి అడ్డమేమిటని ప్రశ్నించారు. సింగరేణిని రక్షించుకునేందుకు, కార్మికుల హక్కులను కాపాడేందుకు, కొత్త ఉద్యోగాలను సాధించుకునేందుకు, కాంట్రాక్టు కార్మికుల వెట్టిచాకిరిని రద్దుచేసే హై పవర్ వేతనాలు అమలు చేసేందుకు, సింగరేణి కార్మికులు యూనియన్లకు అతీతంగా ఐక్యంగా ఉద్యమానికి సిద్ధం కావాలని, సింగరేణి ప్రాంత శాసనసభ్యులు కూడా సింగరేణి సంస్థను బ్రతికించుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. 30 యేండ్ల క్రితం బీఐఎఫ్ఆర్ కి వెళ్ళిన సింగరేణిని కార్మికులు ప్రాణత్యాగం చేసి, నెత్తురు ధారపోసి రక్షించుకున్నారని, గత 28 సంవత్సరాలుగా లాభాల బాటలో నడిపిస్తున్నారని గుర్తు చేసారు. కార్మికుల కష్టార్జితం లాభాల నుండి భవిష్యత్ లో సింగరేణి అభివృద్ధికోసం అంటూ వందల కోట్లాది రూపాయలను కంపెనీ దగ్గర ఉంచుకుంటోందని, వాటితో నూతన గనులు ఏర్పాటుచేయవచ్చని, కొత్త ఉద్యోగాలను కల్పించవచ్చని అన్నారు. సింగరేణి సంస్థను కబళించడానికి మోడీ మిత్రులు అంబానీ, ఆదానీలు, కార్పొరేట్ సంస్థలు ముందుకు వస్తున్నాయని, వారి ఆదేశాలకు లోబడి, సింగరేణి యాజమాన్యం తలవంచి బొగ్గు గనుల అమ్మకానికి నిర్ణయించుకోవడం తీవ్ర ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థలో కొత్త గనులు తవ్వకుండా, ఉద్యోగాలు కల్పించకుండా, ఉన్న ఉద్యోగాలనే ఊడబీకుతూ ఒడిసా, కర్నాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలలో గనులు ఏర్పాటు చేయడానికి పోతున్నట్లు చెప్పుకోవటం సిగ్గుచేటన్నారు. గోదావరిలోయ తీర ప్రాంతాల్లో నేటికీ అపారమైన బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని, వాటిని వెలికి తీసేందుకు పూనుకోవాలని వారు డిమాండ్ చేశారు. సింగరేణిని బ్రతికించుకోవడం కోసం కార్మికులు, మాజీ కార్మికులు, గోదావరి ప్రాంతంలో ఉన్న ప్రజానీకం, తెలంగాణ ప్రజల 'సింగరేణి బచావో' ఉద్యమంలో పాల్గొనాలని, ప్రజలందరినీ ఏకం చేసేందుకు కార్మికసంఘాలు రాజకీయాలకతీతంగా ఐక్యంగా పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు. గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం (ఐఎఫ్టియు) ప్రధాన కార్యదర్శి జే.సీతారామయ్య, తెలంగాణ ఉద్యోగులసంఘం కార్యదర్శి నీరుటి రాజయ్య, ఏఐఎఫ్టియు నాయకులు రత్న కుమార్, టీవిస్టియుసి నాయకులు మణిరాం సింగ్, పౌర హక్కుల సంఘం నాయకులు కుమార స్వామి, ఎస్సీసీడబ్ల్యూయూ నాయకులు ఎ.వెంకన్న, నరేష్, బ్రహ్మానందం, మహేందర్, మేకల రామన్న, మల్లేష్, పోతుల కృష్ణ, ప్రసాద్, టి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన జిల్లా సహకార అధికారి బిక్కు నాయక్

(ఆకాంక్ష న్యూస్)

ఆసిఫాబాద్, అక్టోబర్ 25 : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఇన్చార్జి సహకార అధికారిగా విధులు నిర్వహిస్తున్న రాథోడ్ బిక్కు నాయక్ శనివారం ఏసీబీకి చిక్కడంతో జిల్లాలో కలకలం రేగింది. మంచిర్యాల జిల్లాకు రెగ్యులర్ అధికారి కాగా ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో గత కొన్ని రోజులుగా ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఇక్బాల్ అహ్మద్ నగర్ లోని ఆయన నివాసంలో 2 లక్షల రూపాయలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖకు పట్టుబడ్డారు. ఆసిఫాబాద్ జిల్లాలోని బెజ్జూరు మండల కేంద్రంలోనీ సహకార సంఘం కార్యాలయంలో సస్పెండ్ అయిన ఓ ఉద్యోగినీ పై అధికారులతో మాట్లాడి మళ్లీ విధుల్లోకి తీసుకునేందుకు, సదరు అధికారికి సంబంధించి పెరిగిన వేతనాలు మంజూరు చేసే విషయంలో 8 లక్షల రూపాయల వరకు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో మొదటి విడతగా రెండు లక్షల రూపాయలు ఇచ్చేందుకు ఒప్పందం చేసుకోగా సదరు బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో ఆయనను వలపన్ని పట్టుకున్నారు. మరింత వివరాల కోసం మంచిర్యాల కలెక్టరేట్ లోని జిల్లా సహకార అధికారి కార్యాలయంలో ఏసీబీ అధికారులు విచారణ చేపడుతున్నారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో విధులు నిర్వహించే ఓ జిల్లా స్థాయి అధికారి పెద్ద మొత్తంలో వసూలు చేసి ఏసీబీ అధికారులకు చిక్కడంతో అధికారుల్లోనీ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.



సహకార సంఘాల్లో గోల్మాల్

ఇది ఇలా ఉండగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కొన్ని సహకార సంఘాలలో పెద్ద ఎత్తున నిధులు గోల్మాల్ అవుతున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. మారుమూల ప్రాంతాలలోని కొన్ని మండలాలలో నీ సహకార సంఘాలలో యూరియా నిలువల పైన లెక్కల్లో భారీగా తేడాలు ఉన్నట్లు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్ర స్థాయి అధికారులు స్పందించి లోతుగా విచారణ చేయబడితే అక్రమాలు బయటపడతాయని పలువురు రైతులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.


# ఎస్ఐఆర్ జాబితా పకడ్బందిగా సిద్ధం చేయాలి

## - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి - స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్‌పై
## అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన సీఈఓ - హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్

(ఆకాంక్ష న్యూస్)

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 25 : స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటర్ జాబితా పకడ్బందిగా సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశిం చారు. ఎస్.ఐ.ఆర్‌పై అన్ని జిల్లాల కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారం సమీక్ష నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ 2002 లో చేసిన ఎస్.ఐ.ఆర్ తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఎస్ఐఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్ఐఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని, 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందన్నారు. ఎస్ఐఆర్ జాబితా రూప కల్పన అధికారికంగా ప్రారంభం కాగానే అవసరమైన మేర ఎన్యుమరేటరీ ఫారాలను అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ప్రింట్ చేసుకొని సంబంధిత పోలింగ్ బూత్ లకు పంపిణీ చేయాలన్నారు. ప్రతి ఇంటికి రెండు





ఫారాల చొప్పున బి.ఎల్.ఓ దగ్గర అందుబాటులో పెట్టాలని ఆదేశించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్ఐఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని తెలిపారు. ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ సూచనలు ప్రకారం ఎస్.ఐ.ఆర్ పకడ్బందీగా తయారు చేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, తహసీల్దార్లు మహేష్ కుమార్, విజయ ప్రకాశ్ రావు, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, ఎలక్షన్ సెక్షన్ అధికారి రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ భావితరాలకు స్ఫూర్తిదాయకం

## - ఏక్ బారత్, శ్రేష్టభారత్ జాతీయ సమైక్యతను తెలియజేస్తాయి
## - దేశం ముందు... ఆ తర్వాతే.ఏదైనా
## - మేరా యువభారత్ కార్యక్రమంపై ప్రెస్ మీట్‌లో
## - మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు

(ఆకాంక్ష న్యూస్)




మెదక్, అక్టోబర్ 25 : సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా నిర్వహించబోయే మేరా యువభారత్ మెదక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శనివారం మెదక్ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా నిర్వహించబోయే మేరా యువభారత్– మెదక్ ను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమక ఉద్దేశం దేశ సమైక్యత, సేవా భావం పెంపొందించడంతోపాటు యువతి,యువకుల్లో వృత్తి నైపుణ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 530 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి ఒక పటిష్టమైన భారతదేశంగా ఏర్పాటు చేసి ప్రపంచ దేశాలకు మార్గదర్శకులు అయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువతి,యువకులను భాగస్వామ్యం చేయాలన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా కేంద్రంలోని అన్ని కళాశాలలో ఉపన్యాస, వ్యాస రచర , రంగోలి లాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కళాశాలలోని ఎన్ఎస్ఎస్ , ఎన్ సి సి, ప్రభుత్వ శాఖలైన పోలీస్, విద్య వైద్య ,ఇతర శాఖలను భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భారతదేశాన్ని ఏక్ భారత్ ,శ్రేష్ఠ భారత్ గా తయారు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ప్రతి వ్యక్తికి దేశమే ముందు ఏదైనా ఆ తర్వాతే అని పేర్కొన్నారు. అనంతరం మేర యువభారత్ మెదక్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా మేర యువభారత్ అధికారి రంజిత్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన స్పెషల్ డ్రైవ్‌పై కలెక్టర్ సమీక్ష

(ఆకాంక్ష న్యూస్)

మెదక్, అక్టోబర్ 25 : స్పెషల్ డ్రైవ్ ద్వారా ఈ రోజు ఎన్ని దరఖాస్తులు పరిష్కరించారో అని తహసిల్దార్లు, ఆర్డీవోలు, జిల్లా అధికారులనును జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆరా తీసారు. స్పెషల్ డ్రైవ్ ద్వారా రెవెన్యూ సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో శనివారం ఆర్డీవోలు, అదనపు కలెక్టర్ నగేష్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అక్టోబర్ 22 నుంచి స్పెషల్ డ్రైవ్ ద్వారా చేపట్టిన రెవెన్యూ సమస్యల్ని ఈరోజు వరకు ఎన్ని పూర్తి చేశారని అడిగి తెలుసుకున్నారు. మండలాలు, రెవిన్యూ డివిజన్ వారిగా రెవెన్యూ సమస్యల పరిష్కార పురోగతిని, పరిష్కరించే విధానాన్నీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పది రోజుల్లో 1000 దరఖాస్తులను యెట్టి పరిస్తితులలో ఐనా తప్పక పరిస్కరించాలని పునరుద్ఘాటించారు. రెవెన్యూ సమస్యల్ని త్వరిత గతిన పరిష్కరించి ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నాగేష్, ఆర్డీవోలు, తహసిల్దారులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.








# ఘనంగా రక్త దాన శిబిరం

(ఆకాంక్ష న్యూస్)

కరీంనగర్, అక్టోబర్ 25 : పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో ఘనంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. 80 యూనిట్ల రక్తం సేకరణ జరిగింది. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని, కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ కళాశాల (పీటీసీ)లో శనివారం “గివ్ బ్లడ్ – సేవ్ లైఫ్” నినాదంతో భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వారి త్యాగాల వలనే నేడు మనం స్వేచ్ఛగా జీవించగలుగు తున్నామని పేర్కొన్నారు. పీటీసీలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన కళాశాల అధికారులను సీపీ అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్, అడిషనల్ ఎస్పీ ఎం. పిచ్చయ్య మాట్లాడుతూ, ఈ క్యాంపు ద్వారా సేకరించిన మొత్తం 80 యూనిట్ల రక్తాన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని బ్లడ్ సెంటర్‌కు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎం. పిచ్చయ్య, వైస్ ప్రిన్సిపల్ డీఎస్పీ బి. మోహన్, జి. విజయపాల్ రెడ్డి, సి.హెచ్. మల్లికార్జున్, బి గంగాధర్, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మహేష్, రమేష్ లతో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వేతనాల చెల్లింపుపై ఆర్థికశాఖ కీలక నిర్ణయం

## - పోర్టల్‌లో వివరాలు నమోదు చేస్తేనే జీతాల చెల్లింపు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 25 : తెలంగాణలో ఉద్యోగుల వేతనాల చెల్లింపుపై ఆర్థికశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. మంత్రివర్గ నిర్ణయానికి అనుగుణంగా ఉద్యోగులు, సిబ్బంది కచ్చితంగా ఆర్థికశాఖ నిర్వహణ పోర్టల్ (ఐఎఫ్ఎంఐఎస్)కు ఆధార్ లింక్ చేయాల్సిందేనని ఆదేశించింది. ఈ అర్ధరాత్రి వరకు అందరూ ఆధార్ లింక్ చేయాలని స్పష్టం చేసింది. లేదంటే వేతనాలు నిలిచిపోతాయని స్పష్టం చేసింది. అన్ని శాఖల్లో కలిపి శాశ్వత, తాత్కాలిక ఉద్యోగులు మొత్తం 10.14 లక్షల మంది ఉన్నారు. వీరందరి పేర్లు, హోదా, ఆధార్, ఫోన్ నంబర్లు తదితర వివరాలన్నీ ప్రతి నెల 10 వరకు ఆర్థికశాఖ నిర్వహణ పోర్టల్ లో నమోదు చేయాలని గత నెలలో ఉత్తర్వులు జారీ చేసింది. కానీ ఈ నెల 16 వరకు సగం మంది వివరాలు కూడా నమోదు చేయలేదు. ఈ క్రమంలో వివరాలివ్వనివారి జీతాల బిల్లులు ఈ నెలలో ఆమోదించేది లేదని ఆర్థికశాఖ హెచ్చరించింది. ఉద్యోగుల సమగ్ర వివరాలన్నీ లేకపోవడంతో కొన్నిచోట్ల అక్రమాలు జరుగుతున్నాయని ప్రభుత్వానికి ఫిర్యాదులందుతున్నాయి. కొన్ని కార్యాలయాల్లో తాత్కాలిక ఉద్యోగులు మానేసినా, అనధికారికంగా సుదీర్ఘ సెలవులో వెళ్లినా వారి పేర్లతో వేతనాలు డ్రా చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పేరు, ఆధార్, సెల్ నంబర్లతో పోల్చిచూస్తే ఎంత మంది ఉద్యోగులు ఉన్నారనే స్పష్టమైన వివరాలు అందుతాయని భావించి వివరాలు పంపాలని కోరగా పలు కార్యాలయాలు స్పందించడం లేదు. ఈ క్రమంలో మరోమారు ఆర్థిక శాఖ గట్టి హెచ్చరికలు జారీ చేసింది.

# కర్నూలు బస్సు ప్రమాదంతో అప్రమత్తం

## - ఆర్‌టిఎ అధికారుల విస్తృత దాడులు
## - ప్రైవేట్ ప్రయాణానికి దూరంగా ప్రజలు

హైదరాబాద్, అక్టోబర్ 25 : కర్నూల్ బస్సు ప్రమాదం తరువాత ఆర్టీఏ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టారు. ఫిట్‌నెస్ లేని ప్రైవేటు బస్సులపై కొరడా ఝులిపిస్తున్నారు అధికారులు. నిబంధనలు పాటించని 12 బస్సులపై కేసులు నమోదు చేయడంతో పాటు.. 8 బస్సులను సీజ్ చేశారు. మరోవైపు కర్నూల్ ప్రమాదం తరువాత ప్రైవేటు బస్సుల యాజమాన్యాల్లో కూడా చలనం వచ్చినట్లు తెలుస్తోంది. ఫిట్‌నెస్ లేని బస్సులను పెద్ద ఎత్తున నిలిపివేస్తున్న పరిస్థితి. ముందుగా బుక్ చేసిన టికెట్లను కూడా ప్రైవేటు ట్రావెల్స్ రద్దు చేస్తున్నాయి. వీకెండ్ కావడంతో ప్రైవేటు ట్రావెల్స్‌లో ప్రయాణికులు భారీగా బుకింగ్ చేసుకున్నారు. అయితే ఫిట్‌నెస్ లేని బస్సులు, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బస్సులపై ఆర్టఏ చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో భారీగా బస్సులను యాజమాన్యాలు నిలిపివేస్తున్నాయి.ఏపీ,తెలంగాణ రాష్ట్రాలతో పాటు బెంగళూరులో కూడా ఆర్టీఏ అధికారులు భారీగా బస్సులను సీజ్ చేస్తున్నారు.తెలంగాణలోవారం రోజులుపాటుస్పెషల్ డ్రైవ్‌లు కొనసాగును న్నాయి. ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు పెద్ద ఎత్తున బుకింగ్‌లను రద్దు చేయడంతో ఆర్టీసీకి గిరాకీ పెరిగింది.

# కర్నూలు ఘటనతో మేల్కొన్న ఆర్‌టిఎ

## - ప్రైవేట్ బస్సుల్లో విస్తృత తనిఖీలు
## - లక్షల్లో జరిమానాలు విధింపు

(ఆకాంక్ష న్యూస్)

అమరావతి, అక్టోబర్ 25 : కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంతో ఆర్టీఏ అధికారులు అప్రమత్తం అయ్యారు.. ఇటు, తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్.. మరోవైపు బెంగళూరులోనూ ఆర్టీఏ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు.. దీంతో, కాలం చెల్లిన బస్సులను రోడ్డుపైకి రాకుండా ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు జాగ్రత్తలు తీసుకుం టున్నాయి.. మరోవైపు.. కర్నూలులో బస్సు ప్రమాదం దృష్ట్యా ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు రవాణా శాఖ అధికారులు.. రవాణాశాఖ కమిషనర్ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ప్రైవేట్ వాహనాల్లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు.. నిబంధనలు ఉల్లంఘించిన ట్రావెల్ బస్సులపై ఈ రోజు ఇప్పటికే 289 కేసులు నమోదు చేశారు.. నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న 18 ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను సీజ్ చేశారు.. విజయవాడలో సాయంత్రం వరకు దాడులు కొనసాగాయి. ఆర్టీఏ అధికారుల తనిఖీలు.. చేసి అగ్నిమాపక పరికరాలు లేని ప్రైవేటు ట్రావెల్స్‌కు భారీగా జరిమానాలు వించారు. ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై ఇప్పటి వరకు 7.08 లక్షల రూపాయల వరకు జరిమానా విధించారు.. అత్యధికంగా ఏలూరులో 55 కేసులు నమోదు కాగా.. 3 ట్రావెల్స్ బస్సులు సీజ్ చేశారు.. తూర్పు గోదావరి జిల్లాలో 17 కేసులు నమోదు కాగా.. 4 బస్సులు సీజ్.. కోనసీమ జిల్లాలో 27, చిత్తూరు జిల్లాలో 22, కర్నూలు జిల్లాలో 12, విశాఖలో 7, నంద్యాలలో 4 కేసులు నమోదు చేశారు అధికారులు.. సరైన ధ్రువపత్రాలు లేని 8 బస్సులు, అత్యవసర ద్వారం లేని 13 బస్సులు,, ÷ర్ పరికరాలు లేని 103 బస్సులు, ప్యాసింజర్ లిస్టు లేని కారణంగా 34 బస్సులు, ఇతర ఉల్లంఘనలపై 127 బస్సులపై కేసులు నమోదయ్యాయి.. ఈ ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని రవాణా శాఖ అధికారులు చెబుతున్నారు.. మరోవైపు.. ఇప్పటికే విజయవాడ నుంచి బెంగళూరు, హైదరాబాద్ వైపు వెళ్లే పలు ప్రైవేట్ ట్రావెల్స్ బుకింగ్స్ రద్దు చేస్తున్నాయి పలు ట్రావెల్స్ సంస్థలు..

# సినిమా న్యూస్



## హీరోయిన్ గా బిగ్ బాస్ బ్యూటీ కొత్త మూవీ!




అదృష్టం ఎప్పుడు ఏ రూపంలో తలుపు తడుతుందో కష్టం. అయితే ఆ అదృష్టం పట్టినప్పుడే మనల్ని మనం నిరూపించుకోవాలి. ఈ క్రమంలోనే తాజాగా ఒక బిగ్ బాస్ బ్యూటీ కి ఏకంగా హీరోయిన్ గా అవకాశం లభించింది. ఏకంగా మూడు భాషల్లో ఈ సినిమా విడుదల కాబోతోంది అని తెలిసి అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఆ అదృష్టవంతురాలు ఎవరో కాదు బిగ్ బాస్ తెలుగు సీజన్ సెవెన్ లో తన పెర్ఫార్మన్స్ తో అందరిని ఆకట్టుకొని.. రెండుసార్లు ఎంట్రీ ఇచ్చిన రతిక రోజ్. ఇకపోతే ఒక వర్గం ఆడియన్స్ ను ఈమె మెప్పించినా.. చాలావరకు ఈమెపై నెగటివిటీ పెరిగిపోయిందనే చెప్పాలి. కారణం ట్రయాంగిల్ లవ్ స్టోరీ.. అందరికీ చిరాకు తెప్పించింది. అలా హౌస్ లో నెగెటివిటీ మూటగట్టుకుని బయటకు వచ్చిన ఈమె అదే సమయంలో తండ్రిని కోల్పోయి ఎన్నో ఇబ్బందులు కూడా ఎదుర్కొంది. ఇకపోతే ఈమధ్య చిన్నచితక పాత్రలు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తున్న ఈమె.. ఇప్పుడు ఏకంగా హీరోయిన్గా నటించే అవకాశాన్ని అందుకుంది. అదే 'ఎక్స్ వై' చిత్రం. సీవీ కుమార్ దర్శకత్వంలో బ్రానా, అనిజ్ ప్రభాకర్, శ్రీధర్ తదితర లో కీలకపాత్రలు పోషించారు. శ్రీకృష్ణ పిక్చర్స్, శ్రీ ఇంటర్నేషనల్ బ్యానర్ పై ఎంకే సాంబశివం నిర్మించిన ఈ సినిమా తెలుగుతో పాటు తమిళ్ , మలయాళం భాషల్లో కూడా విడుదలకు సిద్ధమవుతోంది. ఇదిలా ఉండగా ఈ సినిమా మూవీ పోస్టర్ ను తాజాగా మేకర్స్ విడుదల చేశారు. ఇరుది సుట్రు, పిజ్జా వంటి ప్రయోగాత్మక చిత్రాలను నిర్మించడంతోపాటు మాయావన్ చిత్రానికి దర్శకుడిగా పనిచేసి మంచి పేరు సొంతం చేసుకున్న సీవీ కుమార్ ఇప్పుడు మరో వైవిధ్యమైన కథాంశంతో ఎక్స్ వై అనే చిత్రంతో మన ముందుకు రాబోతున్నారు. ఇదొక డిఫరెంట్, న్యూ కంటెంట్ మూవీ అని కచ్చితంగా ప్రేక్షకుల మన్ననలు అందుకుంటుంది అని మేకర్స్ స్పష్టం చేస్తున్నారు. రతిక రోజ్ కెరియర్ విషయానికి వస్తే.. గతంలో నారప్ప, దృశ్యం 2, నేను స్టూడెంట్ సార్ లాంటి చిత్రాలలో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా నటించిన ఈమె హీరోయిన్ అవ్వాలని ఎప్పటినుంచో కలలు కంది.. అందులో భాగంగానే బిగ్ బాస్ హౌస్ నుంచి రాగానే రాఘవేంద్రరావు సినిమాలో హీరోయిన్గా ఛాన్స్ వచ్చింది అని ఒక ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపింది. దాంతో ఆ న్యూస్ ఇంగ్లీష్ పేపర్ రావడంతో దానిని ఆమె పోస్ట్ చేస్తూ నా డ్రీమ్ నెరవేరింది అంటూ అప్పట్లో పోస్ట్ కూడా పెట్టింది. కానీ ఆ సినిమాకు సంబంధించి ఎటువంటి అప్డేట్ రాలేదు. కానీ ఇప్పుడు ఎక్స్ వై అనే కొత్త సినిమాతో హీరోయిన్గా మన ముందుకు రాబోతోంది . మరి హీరోయిన్ గా ఈ సినిమాతో రతిక ఎలాంటి సక్సెస్ అందుకుంటుందో చూడాలి.

## ఏనుగు దంతాల కేసులో లాల్‌కు కోర్టులో చుక్కెదురు



చట్టవిరుద్ధంగా నాలుగు జతల ఏనుగు దంతాలను తన ఇంట్లో ఉంచినట్టు గుర్తించిన ఆదాయపన్ను శాఖ 2012లో మాలీవుడ్ అగ్ర కథానాయకుడు మోహన్ లాల్ పై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసును శుక్రవారం నాడు మరోసారి కోర్టు విచారించగా, ఈ విచారణలో మోహన్‌లాల్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. కేరళ హైకోర్టు తాజా విచారణలోతన వద్ద ఉన్న ఏనుగు దంతాల వస్తువులకు అటవీ శాఖ యాజమాన్య ధృవీకరణ పత్రాలను సమర్పించినా కానీ, అవి చెల్లనివి, చట్టబద్ధత లేనివి అని ప్రకటించింది. అయితే లాల్ ఈ వస్తువులను తనతో ఉంచుకునేందుకు అనుమతిస్తే, చట్ట ప్రకారం ఒక కొత్త నోటిఫికేషన్ జారీ చేయవచ్చని న్యాయమూర్తులు ఎకె జయశంకరన్ నంబియార్, జోబిన్ సెబాస్టియన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ స్పష్టం చేసింది. గతంలో చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్ ముందు రెండు జతల ఏనుగు దంతాలు -13 ఏనుగు దంతాల కళాఖండాల విషయంలో సెక్షన్ 42 కింద యాజమాన్య ధృవీకరణ పత్రాలను పొందేందుకు మోహన్‌లాల్‌కు అనుమతినిస్తూ చట్టంలోని సెక్షన్ 40(4) కింద రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌లను సవాలు చేస్తూ కొచ్చిలోని ఏలూర్‌కు చెందిన పౌలోస్ కెఎ దాఖలు చేసిన పిటిషన్‌కు ప్రతిస్పందనగా ఈ తీర్పు వెలువడిందని జాతీయ మీడియా పేర్కొంది. ఏనుగు దంతాల వస్తువులకు సంబంధించిన క్రిమినల్ చర్యలు ఇప్పటికే మెజిస్ట్రేట్ లో పెండింగ్‌లో ఉన్నప్పటికీ అటవీ శాఖ ఈ ధృవీకరణ పత్రాలను జారీ చేసిందని కోర్టు పేర్కొంది. అయితే ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాది తప్పు జరిగిందని వాదిస్తూనే, లాల్ కు ఉపశమనం కోసం విశ్వప్రయత్నాలు చేసారు. అడవి జంతువుల వస్తువులు లేదా ట్రోఫీలను చట్టవిరుద్ధంగా కలిగి ఉన్న వ్యక్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విధానాన్ని అమలు చేయాలని కూడా కోర్టు నిర్దేశించింది. అధికారిక వెబ్ సైట్ లో గెజిట్ ని ప్రకటించాలని కూడా సూచించింది. ఈ కేసులో 2015లో అలాగే 2016లో రాష్ట్ర ప్రభుత్వంవిడుల చేసిన ఉత్తర్వులుచట్టబద్ధంకానివి అని కోర్టు పేర్కొంది. వన్యప్రాణుల రక్షణ చట్టం, 1972లోని సెక్షన్ 40(4) ప్రకారం చట్టపరమైన విధానాలకు అనుగుణంగా,రాష్ట్ర ప్రభుత్వానికి కొత్త నోటి ఫికేషన్ జారీ చేయడానికి స్వేచ్ఛ ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది.

## రాహుల్ అలా చేస్తారనుకోలేదు.. ఆశ్చర్యంలో రష్మిక!




రష్మిక మందన్నా.. ప్రస్తుతం ఈ హీరోయిన్ చేతిలో ఉన్నన్ని ప్రాజెక్టులు స్టార్ హీరోల చేతిలో కూడా లేవు. అలా దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలి అన్న రీతిలో అవకాశాలు వచ్చినప్పుడే వాటిని వినియోగించుకుంటుంది. తన చేతి దాక వచ్చిన ఏ ఒక్క ప్రాజెక్టును కూడా రిజెక్ట్ చేయకుండా ప్రతి ఒక్క సినిమాని ఎంత కష్టమైనా సరే మూడు నాలుగు షిఫ్టుల్లో అయినా వర్క్ చేస్తూ తిండి నిద్రా లేకుండా సినిమాల కోసమే తన టైమ్ మొత్తాన్ని కేటాయిస్తోంది. అలాంటి ఈ ముద్దుగుమ్మ ఈ ఏడాది ఏకంగా ఛావా, కుబేర, సికందర్ వంటి మూడు సినిమాలతో ఇప్పటికే బాక్సాఫీస్ ని షేక్ చేసింది. ఇక ఈ మూడు సినిమాల్లో ఛావా, కుబేర రెండు కూడా బాక్సాఫీస్ దగ్గర సంచలనం సృష్టించాయి. అటు సికందర్ మూవీ ఫ్లాప్ అయినా కూడా ఆ ఫ్లాఫ్ రిజల్ట్ రష్మిక సినిమాలపై ఏమి పడలేదు. ఈ ఏడాది ఇప్పటికే మూడు సినిమాలు చేసినప్పటికీ మరో సినిమా విడుదలయ్యింది. అలా రష్మిక బాలీవుడ్ నటుడు ఆయుష్మాన్ ఖురానా తో కలిసి చేసిన థామా మూవీ ఇప్పటికే విడుదలై పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. ఈ సినిమా విడుదలైన కొద్ది రోజులకే రష్మిక నటించిన మరో మూవీ కూడా విడుదల కాబోతోంది.. అదే ది గర్ల్ ఫ్రెండ్..అల్లు అరవింద్ సమర్పణలో ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడు లు నిర్మాతలుగా..రష్మిక మందన్నా నటించిన తాజా మూవీ ది గర్ల్ ఫ్రెండ్.. కన్నడ నటుడు దీక్షిత్ శెట్టి ఇందులో ప్రధాన పాత్ర పోషించారు. ఈ మూవీకి సింగర్ చిన్మయి భర్త రాహుల్ రవీంద్రన్ దర్శకుడిగా చేశారు. తాజాగా ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా రాహుల్ రవీంద్రన్ ని పొగుడుతూ రష్మిక ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. సింగర్ చిన్మయి నిర్వహించిన ఇంటర్వ్యూలో పాల్గొంది రష్మిక.. ఇందులో రాహుల్ రవీంద్రన్ గురించి మాట్లాడుతూ.. "నేను ఇప్పటివరకు చాలా సినిమాలు చేశాను.కానీ కాస్ట్యూమ్ గురించి అస్సలు ఆలోచించను. వాళ్ళు షూటింగ్ సెట్లోకి వెళ్ళగానే ఈ కాస్ట్యూమ్ వేసుకొని రా అని అంటే.. ఒక్క నిమిషం కూడా అడ్డు చెప్పకుండా వెళ్లి క్యాస్ట్యూమ్ ను ధరించి వస్తాను.కానీ ఫర్ ది ఫస్ట్ టైం రాహుల్ రవీంద్రన్ నా దగ్గరికి వచ్చి నీకు ఇష్టం ఉన్న కాస్ట్యూమ్ సెలెక్ట్ చేసుకోమని చెప్పారు. ఇక ఆయన మాటలకి నేను షాక్ అయ్యా. అసలు ఈయన ఎందుకు నన్ను సెలెక్ట్ చేసుకోమని అడుగుతున్నారు అని నన్ను నేనే ప్రశ్నించుకున్నాను. అసలు రాహుల్ అలా అడుగుతారని అలా చేస్తారని నేను అనుకోలేదు. ఆయన మాటలకి మొదట నేను ఆశ్చర్యపోయాను. ఇప్పటివరకు ఎవరూ కూడా నన్ను ఇలా అడగలేదు. మొదటిసారి రాహుల్ అలా అడిగేసరికి షాక్ లో మునిగిపోయాను "అంటూ రష్మిక రాహుల్ రవీంద్రన్ ని పొగిడింది.

## తండ్రి కాబోతున్న మరో యువ హీరో!



టాలీవుడ్‌లో ఈ మధ్య వరుసగా గుడ్ న్యూస్‌లు వినిపిస్తున్నాయి. మెగా ఇంట ఉపాసన సీమంతం వేడుకలు ఘనంగా జరగడం, వరుణ్ తేజ్ తండ్రి కావడం.. ఇలా సెలబ్రిటీల ఇళ్లలో సంతోషకరమైన వార్తలు ఫ్యాన్స్‌ను ఆనందంలో ముంచెత్తుతున్నాయి. ఇప్పుడు ఈ సంబరాల జాబితాలోకి మరో పెద్ద ఫ్యామిలీ వచ్చి చేరింది. అదే దగ్గుబాటి కుటుంబం. ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తున్న తాజా సమాచారం ప్రకారం, ప్రముఖ నటుడు రానా దగ్గుబాటి, ఆయన సతీమణి మిహీక బజాజ్ త్వరలో తల్లిదండ్రులు కాబోతున్నారు. ఈ వార్త తెలియడంతో దగ్గుబాటి ఫ్యామిలీలో ఆనందం వెల్లివిరిసింది. ముఖ్యంగా, నిర్మాత సురేష్ బాబు మరోసారి తాతయ్య కాబోతున్న సంబరంలో ఉన్నారట. కుటుంబ సభ్యులంతా ఈ కొత్త ఆనందాన్ని ఆస్వాదిస్తున్నారు. ఈ వార్తతో టాలీవుడ్‌లో సెలబ్రేషన్స్ మూడ్ మరింత పెరిగింది. చిరంజీవి ఇంట ఉపాసన కవలలతో రెట్టింపు సంతోషం రాబోతుంటే, వరుణ్ తేజ్ ఇంట ఇప్పటికే వారసుడు వచ్చేశాడు. ఇప్పుడు రానా దంపతులు కూడా తమ మొదటి బిడ్డ కోసం ఎదురుచూస్తుండటం విశేషం. దిగ్గజ నిర్మాత డి. రామానాయుడు వారసత్వాన్ని కొనసాగిస్తున్న ఆయన ఇద్దరు కుమారులలో, సురేష్ బాబు తనయుడిగా రానా ఇప్పటికే మంచి గుర్తింపు అందుకున్నాడు. ఈ తరం దగ్గుబాటి అబ్బాయిలలో ఫస్ట్ అతనే వివాహం చేసుకున్నాడు. విక్టరీ వెంకటేష్ కుమారుడు ఇంకా చిన్నవాడు కావడంతో, దగ్గుబాటి ఫ్యామిలీ నెక్స్ట్ జనరేషన్ రానా దంపతులతోనే ప్రారంభం కాబోతోంది. ఈ బిడ్డ రాకతో ఆ కుటుంబంలో ఒక కొత్త శకం మొదలవనుందని చెప్పొచ్చు. రానా దగ్గుబాటి కేవలం నటుడిగానే కాకుండా, నిర్మాతగా, వ్యాపారవేత్తగా పలు రంగాల్లో యాక్టివ్‌గా ఉంటున్నారు. సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తూనే, తన భార్యతో కలిసి ఎక్కువగా ముంబైలో సమయం గడుపుతున్నారని తెలుస్తోంది. ఆయన కెరీర్ ఎంత బిజీగా ఉన్నా, ఇప్పుడు వ్యక్తిగత జీవితంలో ఈ కొత్త ఆనందం కోసం ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. మొత్తం మీద, దగ్గుబాటి కుటుంబంలో రాబోతున్న ఈ కొత్త సభ్యుడి కోసం ఫ్యాన్స్, ఇండస్ట్రీ వర్గాలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. ఇక ప్రస్తుతం రానా పలు కొత్త తరహా కథలపై చర్చలు జరుపుతున్నారు. దుల్కర్ సల్మాన్ కాంత సినిమాకు కూడా ఆయన సహ నిర్మాతగా ఉన్నారు.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com